# 8 మంది మావోయిస్టులు లొంగుబాటు

- కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝూ ఎదుట 8 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టు ల లొంగుబాటు
- లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం
- కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝూ

08




ఆదివారం 25-1-2026 పేజీ :16



## స్కూల్ విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ ప్రదర్శన

- జిల్లాలో మొట్టమొదటిసారిగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డు ప్రమాదాలపై అవగాహనతో కూడిన "ఫ్లాష్ మాబ్" కార్యక్రమం
- పాల్గొన్న లిటిల్ స్టార్ చావర స్కూల్ విద్యార్థులు
- రోడ్డు భద్రతా మాసోత్సవాల లో "అరవై అలైవ్" లో భాగం గా ఫ్లాష్ మాబ్
- కలెక్టర్ చౌరస్త, వినాయక చౌక్ నందు ఫ్లాష్ మాబ్ కార్యక్రమా లు
- అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి న విద్యార్థులు
- ప్రజలకు నేరుగా అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ నూతన కార్యాచరణ
- హెల్మెట్, రోడ్డు భద్రతా నియ మా లు, ట్రాఫిక్ నియమాలు, సెల్ఫోన్ డ్రైవింగ్ లాంటి వాటి పై అవగాహన
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

04

## రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్

కాగజ్‌నగర్ పేపర్ మిల్లులో నిర్వహణ

అతిథి గా పాల్గొన్న ఎస్పీ నితికా పంత్

హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి – నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం : జిల్లా ఎస్పీ నితికా పంత్

మద్యం సేవించి డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు – ‘అరైవ్ అలైవ్’ వేదికగా హెచ్చరిక

రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ – కార్మికులు భద్రతా నియమాలు పాటించాలి : సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

09




## గంజాయి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



- గుడిహత్నూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం
- 108 ద్విచక్ర వాహనాలు, 5 ఆ టోలు,1 మ్యాక్స్ స్వాధీనం
- రోడ్డు భద్రతా నియమాలు పా టిస్తూ ప్రమాదాలు నివారించా లని సూచన
- గంజాయి కై నార్కోటిక్ జాగి లం రోమాతో తనిఖీలు
- అసాంఘిక కార్యకలాపాలు చే సిన వారిపై చట్టరీత్యా చర్యలు
- వాహనదారులు హెల్మెట్ ధరిం చాలి
- ప్రజల సంరక్షణ, భద్రత కై క మ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వా హణ
- సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ
- 70 మంది సిబ్బందితో ఉద యం 5 గంటల నుండి తనిఖీలు
- స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతా రం శ్రీనివాస్

02

# బోరిగాం గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయండి

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు, సర్పంచ్ రాథోడ్ వినేష్ వినతి**



**నేరడిగొండ జనవరి 24 ( ప్రజా జ్యోతి):** మండలంలోని బోరిగాం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతి పత్రంలో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రధాన పనుల వివరాలను పొందుపరిచారు. బోరిగాం గ్రామం, సేవదాస్ నగర్ పరిధిలో సుమారు 11 ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. సేవాలాల్, జగదాంబ దేవాలయం నుంచి హనుమాన్ దేవాలయం వరకు 500 మీటర్లు, లతాబాయి ఇంటి నుంచి వాగు వరకు 400 మీటర్లు, సేవదాస్ నగర్‌లో పండిట్ ఇంటి నుంచి హనుమాన్ దేవాలయం వరకు 300 మీటర్ల మేర సీసీ రోడ్డు పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు నివారించేందుకు సుమారు 18 చోట్ల మురుగునీటి కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి పత్రంలో తెలిపారు. పరశురామ్ ఇంటి నుంచి నాయక్ చేను వరకు 800 మీటర్లు, రాథోడ్ నిఖిల్ ఇంటి నుంచి వాగు వరకు 300 మీటర్లు, సేవదాస్ నగర్‌లో తారేందర్, జాధవ్ గోవింద్ ఇళ్ల సమీపంలో 300 మీటర్ల చొప్పున డ్రైనేజీ కాలువలు నిర్మించాల్సి ఉందని వివరించారు. అలాగే గ్రామంలోని చిన్నారుల కోసం అంగన్‌వాడీ భవనం, గ్రామస్తుల సామాజిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. బోరిగాంసేవదాస్ నగర్ మధ్య ఉన్న పల్లెబాట రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ, ప్రతిపాదిత అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు ఈ పనులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. వినతి పత్రంపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా ఎంపీపీ రాథోడ్ సజన్ పాల్గొన్నారు.

# గంజాయి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24, (ప్రజా జ్యోతి) :** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమం గా నిర్వహించడానికి కమ్యూని టీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సె ర్చ్) లను నిర్వహించడం జరు గుతుందని స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీనివాస్ తెలి పారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఉదయం ఐదు గంట ల నుండి 70 మంది సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువప త్రాలు లేనటువంటి 108 ద్విచ క్ర వాహనాలు, 05 ఆటోలు, 1 మ్యాక్స్ వాహనాలను తాత్కా లికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డీ ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ అలైవ్" లో భాగంగా రోడ్డు భద్రత నియమాలు పా టిస్తూ ప్రాణనష్టాన్ని తగ్గిం చా లని సూచించారు. ప్రజలు యువత వాహనాలలో ప్రయా ణించేటప్పుడు హెల్మెట్ ధరిం చాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా గంజాయి, మాద కద్రవ్యాలకు దూరంగా ఉండా లని తెలిపారు. గంజాయి కై ప్ర త్యేకంగా ఆదిలాబాద్ నుండి నార్కోటిక్ జాగిలం రోమా తో తనిఖీలను నిర్వహించడం జరి గింది. ఎలాంటి అసాంఘిక కా ర్యకలాపాలు నిర్వహించకుం డా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేయా లని తెలిపారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉం డాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉం డాలని సూచించారు. రాత్రి స మయాలలో అనవసరంగా తి రగరాదని, ఈవిటీజింగ్ మరి యు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియా పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు అం జమ్మ, బి ప్రణయ్ కుమార్, ప్రే మ్ కుమార్, ఇచ్చోడ సీఐ లు రమేష్, బండారి రాజు, ఎస్సై లు ఇమ్రాన్, పూజ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప-సర్పంచ్‌లు

**ఆరేపల్లి ఉప సర్పంచ్ పద్రం శ్రీకాంత్, యాపాల్ గూడ ఉప సర్పంచ్ పెందుర్ రమేష్**

**జనవరి 24,(ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నేరడిగొండ మండలంలోని ఆరేపల్లి ఉప సర్పంచ్ పద్రం శ్రీకాంత్, యాపాల్ గూడ ఉప సర్పంచ్ పెందుర్ రమేష్ వారితో పాటు ఆరేపల్లి, యాపాల్ గూడ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాపాల్ గూడ సర్పంచ్ మండాడి క్రిష్ణ, కుంటాల బి సర్పంచ్ ఆత్రం గంగారాం, ఆరేపల్లి మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్, కొరిటికల్ మాజీ సర్పంచ్ ఆత్రం నగేష్,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,మురళి గౌడ్,కపిల్ జాదవ్, రఘునాథ్,బానోత్ వసంత్ రావు,ప్రదీప్,భూచన్న,శంషోద్దిన్ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ భవనం మరియు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన – ఎమ్మెల్యే



**నేరడిగొండ జనవరి 24 ( ప్రజా జ్యోతి):** ఈ రోజు నేరడిగొండ మండలంలోని బంధం రేగడి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 22 లక్షలతో వ్యయంతో గ్రామ పంచాయతీ భవనం మరియు మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ 10 లక్షలతో పాటు పాఠశాలలో కిచెన్ సేడ్ 4 లక్షల రూపాయలు వ్యయంతో నూతనంగా నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు, పేస్, ఐడి కార్డులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యకూడా తోరలోనే దశల వారీగా పూర్తి చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు,సందందిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డకు ఇండియన్ నేవిలో ఉద్యోగం

**నేరడిగొండ జనవరి 24 ( నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి):** నేడు నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సింగం నికేత్ గత ఇండియన్ ఆర్మీ ఉద్యోగ ఫలితాలలో (నేవి) లో విజయం సాధించిన నికేత్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లి సింగం. ఉమా, తండ్రి. శ్రీనివాస్ ల కుమారుడికి ఇండియన్ నేవి లో, ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. వారి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు,ఉషన్న,చంద్రశేఖర్,ప్రవీణ్, అశోక్,భోజన్న,ఉషన్న, తెడ్డు అశోక్, సింగం జగదీశ్, గాదె రవి,రామ్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో భేటీ

- రానున్న మున్సిపల్,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- నిర్మల్ డీసీసీ అధ్యక్షులు,ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్వెల్లడి



**ఖానాపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి ):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఖానాపూర్ శాసనసభ్యుడు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ అన్నారు నిర్మల్ పట్టణ కేంద్రంలోనీ మారుతి ఇన్ హోటలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ప్రభుత్వ సలహాదారులు ఉమ్మడి జిల్లా మున్సిపల్ ఇంచార్జ్ , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలన్నారు. సర్వేల ఆధారంగా అధిష్టానం టికెట్లు కేటాయిస్తుందన్నారు. ఎవరికి టికెట్ కేటాయించిన కలిసి కట్టుగా పని చేసి అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు పార్టీ క్యాడర్ సమిష్టిగా పనిచేసి మూడు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ముఖ్య అతిథి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు లైబ్రరీ చైర్మన్ అంజుమన్ అలీ,నియోజకవర్గ ఇంచార్జీ బోస్లే నారాయణ రావు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, టీపీసీసి జనరల్ సెక్రెటరీ ఎంబడి రాజేశ్వర్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరీ చిత్రం ప్రజాధరణ పొందాలి ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి

**లోకల్ డైరెక్టర్ తేజ్ బిల్లాచే గౌరీ చిత్రం షూటింగ్ ప్రారంభం**



**ఖానాపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి ) :** మారుమూల గ్రామీణ ప్రాంత నేపథ్యంతో ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ కు చెందిన లోకల్ డైరెక్టర్ తేజు బిల్లా అన్ని తానై నిర్మిస్తున్నగౌరీ చిత్రానికి ప్రజాదారణ కలగాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు శనివారం స్థానిక శ్రీలక్ష్మి వెంకటేశ్వర మందిరంలో సంప్రదాయ సిద్ధంగా ఆలయ పండితులు చక్రపాణి నరసింహా మూర్తి ప్రత్యేక పూజలతో ప్రారంభం కాగా అతిథి గా విచ్చేసిన సిహెచ్ అజయ్ కుమార్ సిఐ, నిర్మల్ జిల్లా ప్రముఖ వైద్యులు రమేష్ రెడ్డి లతో క్లాప్ తో పాటు వాల్ పోస్టర్లు విడుదల చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గోసంపల్లి,పాతల్లాపూర్లా, సర్పంచ్లు కొప్పుల సుభద్ర, ఏలేటి ప్రశాంత్ రెడ్డి కిషన్ రెడ్డి,సినిమా హీరోయిన్ సాంకేతిక సిబ్బందితోపాటు ఆమెడ ధర్మరాజు వీరేశం నటులు మోహన్ రావు పెరంబదూర్ లక్ష్మీనరసింహ చారి తదితరులు పాల్గొన్నారు నిర్మల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సినిమా షూటింగ్లకు అనుగుణంగా ప్రదేశాలు ఉన్నాయని ఈ మేరకే ఈ ప్రాంత వాసిగా చిత్రాన్ని నిర్మల్ జిల్లాలోనే నిర్మిస్తామని చిత్రాన్ని ఆదరించాలని సినీ డైరెక్టర్ తేజ్ బిల్లా అన్నారు చిత్ర కథ రచన హీరో డైరెక్టర్ గా అన్ని తానై లోకల్ వాసి నిర్మిస్తున్న చిత్రం విజయవంతం కావాలని పలువురు కోరారు

## ఆలయానికి దారి మార్గాన్ని బాగు చేయించిన యువకుడు



**బోథ్ జనవరి.24 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామానికి చెందిన యువకుడు నల్ల చంద్రకాంత్ రెడ్డి గ్రామం లోని పోచమ్మ ఆలయానికి వెళ్లే దారిని బాగు చేయించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గుడి మార్గం అస్తవ్యస్తంగా అధ్వానంగా ఉండి భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడంతో అది చూసి చలించి భక్తుల సౌకర్యార్థం దారి మార్గాన్ని బాగు చేయించినట్లుగా తెలిపారు. అలాగే తన సొంత డబ్బులతో మొరం వేయించి ట్రాక్టర్ తో చదును చేయించినట్లుగా తెలిపారు. ముఖ్యంగా పోచమ్మ ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరింత గా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు ఆయన ను అభినందించారు

## ఎల్ ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**నిర్మల్, జనవరి 24 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండల కేంద్రానికి చెందిన కేశవదేవర వెంకట రమణ కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల ఎల్ ఓసీ చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీని ప్రత్యేక వార్డుగా ఏర్పాటు చేయాలి

**కమిషనర్ ను కలిసిన కాలనీవాసులు**



**ఖానాపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలో ప్రత్యేక వార్డుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ నీ కలిసి వినతిపత్రం సమర్పించారు గత వారం హైకోర్టులో పిటిషన్ వేశామని దీనికి హైకోర్టు సానుకూల స్పందన తెలిపిందని ప్రత్యేక వార్డు ఏర్పాటుకు పట్టణ కమిషనర్ గా హైకోర్టు పిటిషన్ ఆధారంగా ఏర్పాటు చేయాలని కోరారు కుటుంబాలు 1500 ఓటర్లు గల కార్లలో ప్రస్తుతం ఉన్న 12 వార్డులకు చెందిన వారు ఉండటం వల్ల ఒకే చోట చర్చి సపరేట్ 13వ వార్డుగా ఏర్పాటు చేయాలన్నారు కార్యక్రమంలో కాలనీవాసులు నందిరామయ్య అఖిల్ షేక్ అహ్మద్ చంద్రన్న సునీల్ పద్మ అజీమ్ ఖలీమ్ గోరెమియ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో రమాకాంత్

**ఖానాపూర్ జనవరి 24( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని సింగపూర్ రాజుర గ్రామపంచాయతీలలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో రమాకాంత్ శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా నిర్మాణాలు పూర్తి చేసే విధంగా గ్రామ సర్పంచులతో పాటు ప్రభుత్వ పరంగా కార్యదర్శులు పూనుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్లు ఎంపీవో రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు



# స్కూల్ విద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత మాసోత్సవాల సం దర్భంగా "అరైవ్ అలైవ్" అ నే కార్యక్రమంలో భాగంగా జి ల్లా ప్రజలకు రోడ్డు భద్రత నియ మాలపై అవగాహన కల్పించేం దుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో నూతన పద్ధతులతో ప్రజలలో నేరుగా స్కూలు వి ద్యార్థులచే "ఫ్లాష్ మాబ్" అనే కార్యక్రమం ద్వారా చైతన్య పర చడం జరుగుతుందని ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లావ్యాప్తంగా పలు మండల కేంద్రాల లో, స్థానిక కలెక్టర్ చౌరస్తా, వి నాయక చౌక్ లో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదే శాల మేరకు స్కూల్ విద్యార్థు లైన చావర స్కూల్ అకాడమీ, లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థుల చే అద్భుతమైన "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన ద్వారా ప్రజలకు నేరు గా అవగాహన కార్యక్రమం చే పెట్టారు. విద్యార్థులు సెల్ఫోన్ డ్రైవింగ్ పై, హెల్మెట్ యొక్క ఆ వశ్యకతపై, రోడ్డుపై పశు వుల సంచరిస్తున్న సందర్భంలో జరు గుతున్న ప్రమాదాలపై, సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహనతో కూడిన నృత్య ప్రదర్శన ద్వారా ప్రజలకు వాహనదారులకు నేరుగా చైతన్య పరచడం జరిగింది. ముఖ్యంగా యువత రాష్ డ్రైవింగ్, ట్రిపు ల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లాంటివి చేయకుండా ఉండాల ని విద్యార్థులచే అవగాహన క కల్పించారు. జాతీయ రహదా రులపై ప్రయాణించేటప్పుడు స్పీడ్ లిమిట్ ఉన్న ప్రదేశాలలో వేగ నియంత్రణ చేయాలని అ దేవిధంగా సూచిక బోర్డులో ఉ న్న ప్రదేశాలలో తప్పనిసరిగా అప్రమత్తతతో ఉంటూ వాహనాలను నడపాలని సూచించా రు. ప్రజలకు నేరుగా జిల్లాలో మొట్టమొదటిసారిగా చిన్నా రులచే ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టడం మొదటిదని తెలిపారు. మొదటి అవగాహన కార్యక్రమం ఫ్లా ష్ మాబ్ కార్యక్రమం కాగా ప్రజ లు ఆసక్తిగా వీక్షించి, చిన్నారు ల ప్రదర్శనకు తమ అభినంద నలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తా మని ప్లాకార్డులతో తమ అంగీ కారాన్ని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పట్టణ సిఐలు బి సునీ ల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణ య్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్ రెడ్డి సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.



## తెలంగాణ వ్యవసాయ శాఖ డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జనవరి 24 (ప్రజా జ్యోతి):** ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తమ నివాసంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు వివిధ మండలాల మండల వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీలో మహిళలకే పెద్దపీట

**పార్టీలో చేరిన గోల్కొండ రాజమణి**



**నిర్మల్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో పార్టీ బలోపేతం దిశగా కీలక పరిణామం చోటుచేసుకున్నాయి. రాజకీయాల్లో మహిళలకే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, వారి భాగస్వామ్యంతోనే మార్పు సాధ్యమని విశ్వసిస్తూ గోల్కొండ రాజమణి అధికారికంగా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా రాజమణికి పార్టీ కండువా కప్పి సయ్యద్ హైదర్ సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యశీగ పార్టీలో చేరిన అనంతరం గోల్కొండ రాజమణి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతాలు తనను ఎంతగానో ఆకర్షించాయని తెలిపారు. ముఖ్యంగా రాజకీయాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడంలో ఈ పార్టీ ముందుంటుందని, అందుకే తాను పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. నేటి నుండి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ జిల్లాలో పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, నిర్మల్ జిల్లా ట్రెజరీ అబ్దుల్ సాదిక్,అబ్దుల్ వహీద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గరుకు స్తంభ ప్రతిష్టాపన క్లబ్ గవర్నర్ మహాజన్ జితేందర్

**ఖానాపూర్ 24( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో తర్లపాడు వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఉన్న గోశాలలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వైస్ గవర్నర్ జితేందర్ మహాజన్ఆధ్వర్యంలో గరుకు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. గరుకు స్తంభానికి గల ప్రత్యేకత సనాతన ధర్మంలో తెలిపిన ప్రకారం ఒక గోవు తన మెడను గరుకు స్తంభానికి రాకినప్పుడు దఆ గోమాత తృప్తి చెంది ఎన్ని వెంట్రుకలు కింద రాలిపోతాయో ఆ గరుకు స్తంభాన్ని స్థాపించిన వారి గతించిన తాత ,ముత్తాతలు 7 తరాల వారు గత జన్మలో చేసిన పాపాలు కూడా తొలగిపోతాయని నానుడిఉందని జితేందర్ అన్నారు ఇది సాక్షాత్తు వేద ఇతిహాసాలలో రాసి ఉన్నట్లు చాగంటి కోటేశ్వరరావు కూడా తెలియజేయడం జరిగిందని అన్నారు ఇలాంటి పుణ్య కార్యక్రమాన్ని ఖానాపూర్ వాసవి క్లబ్ గరుకు స్తంభాన్ని స్థాపించి ఏడు తరాలకు మోక్షాన్ని ఇచ్చే మోక్షదాయినిని ప్రతిష్టించడం



పూర్వీకుల పాప పుణ్యాల ఫలితమేనని అనుకోవచ్చుఅని ఇలాంటి స్తంభాన్ని ప్రతిష్టించిన వాల్లని ఖానాపూర్ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిటికేశు రవీందర్, ఎర్ర సుధాకర్, టి ఆనంద్ కుమార్, ముక్క కిషన్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజం సురేష్ కుమార్ (న్యాయవాది). లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగోబా దర్శనానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24,( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ క మిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య నేడు కిస్లాపూర్ లోని నా గోబాను దర్శించుకున్నారు. గ త వారం రోజులుగా ఎక్కిరిసి న భక్తులతో సాగుతున్న నాగో బా జాతరకు వీఐపీల తాకిడి ఎక్కువయింది. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది విఐపి ల తాకిడి ఎక్కువగా ఉంది. తొల త నాగోబాను దర్శించుకునేం దుకు ఇదివరకే అనేకమంది మంత్రులు, వివిధ పార్టీల నా యకులు, వచ్చి మొక్కలు తీర్చుకున్నారు. గత వారం రోజులుగా జాతర జనంతో కి టకిటలాడుతోంది వేలాది మం ది భక్తులు ప్రతిరోజూ నాగోబా ను దర్శించుకుని మొక్కలు తీ ర్చుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇదివరకే పలువురు తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు ఉపముఖ్యమంత్రి కూ డా నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇం దులో భాగంగా నేడు ఆదివా రం ఆదిలాబాద్ జిల్లా ఇంద్ర వెల్లి మండలం కేస్లాపూర్ లో ని నాగోబా ఆ లయాన్ని సంద ర్శించనున్నారు. ఇప్పటికీ ఇ స్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించడానికి భక్కి వెంక టయ్య శనివారం ఉట్నూరుకు చేరుకున్నారు ఈ సందర్భంగా కొమరం భీం కాంప్లెక్స్ లో ఆ యన బసచేస్తారు. ఈ సంద ర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికా రి యువరాజు ముర్మాట్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పూలబోకే అం దజేసి ఘనంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా జ రుగు తున్న జాతరను, నాగోబా ల యంలో నాగోబాను దర్శిం చు కుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఉట్నూరులోని కేవీ కాంప్లెక్స్ నుండి నేరుగా ఉదయం 8 గం టల కు ఆయన కేసులాపూర్ నాగోబా ఆలయానికి చేరుకుం టారు. ఉదయం 10 గంటల వరకు ఆయన అక్కడే పూజ లు చేసి ఇతర అభివృద్ధి పను లను సైతం పరిశీలిస్తారు. దా దాపు కేస్లాపూర్ నాగోబాల యంలో రెండు గంటలపాటు కాలం గడపనున్నారు. మేశ్రం వంశస్థులతో ఆయన నాగోబా ప్రాశస్త్యాన్ని తెలుసుకుంటారు. అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు సమ్మె నోటీసు సమర్పణ



**ఆసిఫాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టరేట్లోని డిడబ్ల్యుఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కౌసల్య కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె రాజేందర్ మాట్లాడుతూ.. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం ఉప సంహరించుకోవాలి, పేదలకు పనికి గ్యారంటీ కల్పిస్తున్న "ఎంజిఎన్ఆర్ఈజిఏ" చట్టాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 2026 ఫిబ్రవరి 12న జరుగనున్న ఒక్క రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పాల్గొంటుందని తెలియజేస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. విజయవంతంగా యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడిఎస్ ను సరైన మౌలిక సదుపాయాలు మంచి నాణ్యమైన ఆహారం, సరైన ప్రీ- స్కూల్ విద్యతో సంస్థాగతీకరించాలని కోరారు. ఇసిసిఇ హక్కు కోసం చట్టం చేయాలని,అంగన్వాడీ టీచర్ను 3వ తరగతి హెల్పర్లును 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలన్నారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలి. స్కీమ్ కార్మికుల కోసం పే కమీషన్ ను నియమించాలి. క్రమబద్ధీకరణ జరిగే వరకు నెలకు రూ.26,000ల కనీస వేతనం మరియు రూ.10,000లు పెన్షన్ చెల్లించాలి. దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ల్కు గ్రాట్యుటీ కోసం సుప్రీంకోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలి. ఇతర డిమాండ్ల సాధనకై పెద్ద సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు తరలివచ్చి సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా నాయకులు ధనలక్ష్మి, అంజలీ, సువర్ణ అనిత తదితరులు పాల్గొన్నారు.

# చింతలమానేపల్లిమండలకేంద్రంలో. ప్రజాజ్యోతి " పత్రిక క్యాలెండర్ఆవిష్కరణ.

**ఎం,ఆర్, ఓ, వెంకటేశ్వర్లు,ఎంపీడిఓ,సుధాకర్ ఏ పి ఓ, సోయెల్ అహ్మద్, ఎస్సైఇస్లావత్ నరేష్, ఆధ్వర్యంలోఆవిష్కరణ.....**

**ప్రజసౌమ్యములో వార్త పత్రికలు మూల స్తంబాలు..**



**చింతలమానేపల్లి: 24 జనవరి ( ప్రజా జ్యోతి ): ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపలి ్లమండల కేంద్రంలో అధికారులచే ప్రజాజ్యోతి, క్యాలెండరును ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వార్తాపత్రికలు మూల స్తంభాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడ డంలో నిలబెట్టడంలో పత్రికల పాత్ర ఎంతో ఉందని, చింతలమానేపల్లిమండలం లోని తహసీల్దార్ వేంకటేశ్వర్లు, ఎంపీడిఓ, సుధాకర్, ఏపిఓ సోయెల్ అహ్మద్, ఎస్సై ఇస్లావత్ నరేష్ కొనియాడారు . " ప్రతి అక్షరం – ప్రజల కోసం " సమాజానికి ఉపయోగపడుతూ , తద్వారా ప్రజలకు, కార్మికులకు, రాజకీయ పార్టీలకు చేరువవుతూ ఉపయోగ పడుతున్న " ప్రజా జ్యోతి" పత్రిక క్యాలెండర్ ను కార్యాలయలలో వారి ఛాంబర్లలలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్క రణలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా విలేకరులు, జర్నలిస్టులు ప్రతి వార్తను నిష్పక్ష పాతంగా రాయాలని నిజాన్ని నిర్భయంగా వెలికి తీయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వార్తల రూపంలో చక్కటి సందేశాలను ఇస్తూ ఉపయోగపడుతున్నాయని అన్నారు. నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు, అన్యాయాలను ఎండ గడుతున్న " పత్రికకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలోచింతల మానేపల్లి మండలం,ఎం ఆర్ ఓ, వెంజటేశ్వర్లు, ఎంపీడీఓ సుధాకర్, ఏ పి ఓసోయెల్ అహ్మద్,ఎస్సై ఇస్లావత్ నరేష్, ప్రజాజ్యోతిరిపోర్టర్ చింతలమానేపల్లి లింగయ్య తో పాటు కాంగ్రెస్ నాయకులు డోకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి: కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు



**తిర్యాణి జనవరి 24 ( ప్రజా జ్యోతి):** వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఉపాధి హామీ (వీ+చీ=జు+ూ) చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు డిమాండ్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ఆదేశాల మేరకు శనివారం తిర్యాణి మండలంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన చట్టాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు, ఉపాధి హామీ కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెడ్మ శంకర్, లచ్చు, దుస్సా మధుకర్ తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ సలహాదారు సుద ర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో పారిశ్రా మిక ప్రగతిని పరుగులు పెట్టిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్ప ష్టం చేశారు. జిల్లాలో ఇండస్ట్రి యల్ పార్క్ ఏర్పాటు అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి న నేపథ్యంలో ప్రభుత్వ సల హాదారు, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో శనివారం కలెక్టరేట్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యా రు. ముందుగా ఆయనకు కలె క్టర్ పూల బొకే తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్ర భుత్వ సలహాదారు మాట్లా డుతూ, జిల్లాలో ఇండ స్ట్రియ ల్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు అవ సరమైన భూమిని గుర్తించాల న్నారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా, ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన అన్ని రకాల ప్రభుత్వ అనుమతుల ను సత్వరమే మంజూరు చే యాలన్నదే ముఖ్యమంత్రి గామ ప్రధాన ఉద్దేశమని తెలి పారు. ఆదిలాబాద్‌ను ఒక అ ద్భుతమైన 'ఇండస్ట్రియల్ హబ్'గా తీర్చిదిద్ది, తద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభు త్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. దీనికి సంబంధిం చి భూ సేకరణ ప్రక్రియను వేగ వంతం చేయాలని కలెక్టర్ కు ఆయన సూచించారు.

# కేంద్రీయ విద్యాలయం అభివృ ద్ధికి సమిష్టి కృషి అవసరం

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24, (ప్రజా జ్యోతి):** విద్యార్థుల పఠన నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శనివారం పట్టణంలోని కేంద్రీ య విద్యాలయంలో నిర్వహిం చిన రెండవ విద్యాలయ నిర్వ హణ కమిటీ వి ఎం సి సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడాలం టే ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, పాఠశాల యాజమా న్యం సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల మౌఖిక పఠన నైపుణ్యం పెంపొందించ డంపై దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొం దించాలని సూచించారు. బోర్డు పరీక్షల్లో గతంలో సాధించిన ఫలితాలను మరింత మెరుగు పరచి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అధిక మార్కుల శాతం సాధించేలా విద్యార్థులను తీ ర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సహ పాఠ్య కార్యక్రమాలపైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పరిపా లన, అకడమిక్ పురోగతి, ఆర్థి క వ్యవహారాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అలాగే నూతన పాఠశాల భవనం నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించి, పనులు వేగవంతంగా పూర్త య్యేలా కలెక్టర్ పలు సూచన లు చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులతో పాటు ప్రిన్సి పాల్ ఇన్‌చార్జ్ అశోక్, అనిల్ కుమార్ సురేందర్, నిఖిల్ కుమార్, విశాఖ వాఘ్మారే, ఇతర విద్యాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నైని బ్లాక్ కుంభకోణంపై న్యాయ విచారణ జరిపాలి

- సంబంధిత వ్యక్తులు, శక్తులపై చర్యలు తీసుకోవాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య
- ఎస్ఆర్పి-1 ,3 గనులపై గేటు మీటింగ్ లు



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** నైని బ్లాక్ కుంభకోణంపై న్యాయ విచారణ జరిపాలని, సంబంధిత వ్యక్తులు, శక్తులపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు . 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన కోయగూడెం, కొత్తపల్లి ఓపెన్ కాస్ట్తో సహా టెండర్ విధానంలో జరిగిన గోల్మాల్పై కూడా ఎంక్వయిరీ జరపాలని ఆయన డిమాండ్ చేశారు .మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి-1 ఎస్ఆర్పి-3 గనులపై జరిగిన గేటు మీటింగ్ లలో యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని డిమాండ్ చేశారు .సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ రెండు గనులలో వేరువేరుగా జరిగిన గేటు మీటింగ్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హాజరు అయ్యారు . ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సింగరేణిలో నైని బ్లాక్ కుంభకోణంపై బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్పై తీవ్ర విమర్శలు చేస్తుందన్నారు .అలాగే కాంగ్రెస్ పార్టీ నైనీ బ్లాక్ ఘటనపై మాకేమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ వైఖరి కరెక్ట్ కాదన్నారు . ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నందువల్ల వెంటనే న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేయుచున్నామని తెలిపారు . కోల్బెల్ట్ ప్రాంతంలో మున్సిపాలిటీలు ఆవరించి ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంతాలలో లబ్ధి పొంది కౌన్సిలర్లు, కార్పొరేటర్ లను విరివిగా గెలిపించుకోవడం ద్వారా రాజకీయ లబ్ధి కొరకు బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని, తప్పితే నిజంగా బీఆర్ఎస్ పార్టీకి సింగరేణి గని కార్మికుల పైన ఎలాంటి ప్రేమ లేదన్నారు . ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇంకొక వైపు బీఆర్ఎస్ పార్టీలు పాలకవర్గాల పార్టీలే, వాటి అనుబంధ సంఘాలు కూడా పాలకవర్గాలకు కొమ్ముకాసే యూనియన్లే అని అన్నారు .సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందే బిఆర్ఎస్ పార్టీ సమయములో, సింగరేణి దోచుకు తినడం కూడా ఈ ప్రభుత్వం నుండే మొదలైందని, అప్పుడు టీబీజీకేస్ యూనియన్ గుర్తింపు సంఘంగా ఉందని, 2014 కు ముందు ప్రభుత్వాల జోక్యం సింగరేణిలో ఉండేది కాదు. బిఆర్ఎస్ పార్టీ రాజ్యాధికారం కోల్పోయే నాటికే 29 వేల కోట్ల రూపాయలు సింగరేణి సంస్థకు చెల్లించాల్సి ఉందని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో 20వేల కోట్ల రూపాయలు సంస్థకు అప్పు పడిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం వేలు పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం కాలు పెట్టి యదేచ్ఛగా దోచుకు తింటుంది. అంటే రెండు పార్టీల ప్రభుత్వాలు మొత్తంగా 49వేల కోట్ల రూపాయలు సంస్థకు చెల్లించాల్సి ఉందని, ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ద్రోహం చేసే ప్రభుత్వాలే అని క్లియర్గా అర్థం అవుతుందన్నారు .సింగరేణిలో ఐఎన్టియుసి లీడర్లు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐటియుసి విఫలమైందని గనులు, డిపార్మెంట్ల దగ్గర ఇతర ప్రచార సాధనాలలో మాట్లాడుతున్నారని, నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీ ప్రభుత్వమే కాబట్టి 49 వేల కోట్లను సింగరేణికి ఇప్పించడం ద్వారా మాత్రమే మిమ్మల్ని కార్మికులు నమ్ముతారని, ఈ ఒక్క పనిని చేసి చూపించండని, మిగతా అన్ని సమస్యల పరిష్కారం కొరకు గుర్తింపు సంఘముగా మేము బాధ్యత తీసుకుంటామన్నారు ఈ సమావేశాలలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య పిట్ కార్యదర్శులు మురళి చౌదరి, దాడి రాజయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజ్ కుమార్, పిట్ ఉపాధ్యక్షులు తొటం మల్లేష్, పిట్ సహాయ కార్యదర్శి అంబాల రవి, పరశురాములు, అనంతరెడ్డి,షిఫ్ట్ సెక్రటరీలు రాచర్ల రవీందర్, బట్టారి శ్రీకాంత్, ఆడెపు సురేష్, రామ్సైన్ కి సుధాకర్, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, గుడి కమిటీ, టెంపుల్ కమిటీ ఇతర నాయకులు కాసిపేట విక్కీ, మైనింగ్ ఇంచార్జ్ క్రాంతి కుమార్, కుమారస్వామి, కారుకూరి నగేష్, కంది శ్రీనివాస్, సూర్య కిరణ్, భోగి గోపి, కే. సారయ్య. వై సంపత్ కుమార్, రమేష్, బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకము



- నూతన సర్పంచ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని, మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లతో సమీక్షా సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై సర్పంచ్‌లకు మంత్రి అవగాహన కల్పించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తూ సహకరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు .



# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో ఆటల పోటీలు

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని కాలేజి రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో 26 జనవరి న జరగబోయే గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాసరచన, ఉపన్యాసం, డాన్సులు, పాటలు, హెయిర్ స్టైల్, మెహేంది, రంగోలి లాంటి కో- కర్యులర్ యాక్టివిటీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఆర్. పాండురంగ శర్మ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఆర్. పాండురంగ శర్మ , కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా ఓటు ప్రాధాన్యత గురించి ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు.

# జిల్లా అధికారులను సంప్రదించిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** వయోవృద్ధుల కోసం రాజ్యాంగం కల్పించిన సంక్షేమం వారికి సౌకర్యాలను కల్పించేందుకు ఏర్పడిన డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ద్వారిలను మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్, కరుణాకర్ రెడ్డికి, స్త్రీ,శిశు, వయోవృద్ధుల సంక్షేమ అధికారులకు శనివారం బహుకరించి తమ అసోసియేషన్ కు సహాయ సహకారాలు అందించాలని డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తోట రంగయ్య, జనరల్ సెక్రటరీ ఆళవందార్ వేణు మాధవ్ లు కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ వి ఇన్నా రెడ్డి,ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.నర్సయ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు యాది రెడ్డి,ఉపాధ్యక్షుడు కె.వెంకయ్య,కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి కోసం కృషి చేస్తోంది

- చెన్నూర్ మున్సిపాలిటీకి స్వాగతం తోరణం
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమతుల్య అభివృద్ధి కోసం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెన్నూర్ మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతం వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి 50 లక్షల నగరాభివృద్ధి నిధులతో చేపట్టిన ఖమాన నిర్మాణం, 1 కోటి రూపాయల నగరాభివృద్ధి నిధులతో వివిధ వార్డులలో కల్వర్టుల నిర్మాణం, 50 లక్షల తో పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూర్ పట్టణంలో దాదాపు 50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 50 లక్షలతో ఖమాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఏర్పాటులో భాగంగా 1 ఎకరం విస్తీర్ణం గల భూమిని సేకరించి 1 కోటి 20 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రాంతాన్ని పార్క్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కొరకు 1 కోటి తో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్టిసి డిపోను ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, పట్టణ ప్రజల కొరకు చెన్నూర్ నుండి హైదరాబాద్ కు బస్సు నడిపించడం జరుగుతుందని, ఉదయం 5 గంటలకు బస్సు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 కోటి 50 లక్షలతో పనులు కొనసాగుతున్నాయని, 50 లక్షలతో ముదిరాజ్, 30 లక్షలతో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 15 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో మెరుగు సంఘ భవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పరిశీలించడం జరుగుతుందన్నారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్థం అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 250 బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు 50 శాతం పూర్తయ్యాయని, పనులు వేగవంతం చేసి ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని, చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా వీటిని వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చెన్నూర్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా 24 కోట్లతో టి ఎఫ్ఐడిసి, 4 కోట్లతో డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులతోపాటు నగరాభివృద్ధి నిధులతో పనులు చేపట్టి చెన్నూర్ పట్టణాన్ని ఆధునికరించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీటి సరఫరా కొరకు చర్యలు చేపడుతున్నామని, చెన్నూరు పట్టణంలో 31 బోర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని కూరగాయల వీధి వ్యాపారుల కొరకు సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు కొనసాగుతున్నాయని, ఆసుపత్రికి అవసరమైన ఫర్నిచర్, పరికరాల కొరకు ఆర్డర్ చేయడం జరిగిందని, 1 కోటి 50 లక్షల వ్యయంతో చెన్నూర్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఆశ్రమ పాఠశాల పనులు పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయాలి

- బీసీ హక్కుల పోరాట సమితి నాయకుల వినతి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పోస్ట్ కార్డులు

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోని అమలు చేయాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కోరుతూ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పోస్ట్ కార్డులను పంపించె కార్యక్రమాన్ని నిర్వహించారు . మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ లో మేనిఫెస్టో అమలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి గారికి పోస్ట్ కార్డులు వేశారు . నాయకులు మాట్లాడుతూ , మేనిఫెస్టో అంశాలైన మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని , ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తామని , విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి పూసికత్తులేని పది లక్షల వరకు రుణాలు అందిస్తామని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, అన్ని జిల్లా కేంద్రాలలో 50 కోట్లతో బీసీ భవనాలు నిర్మిస్తామని, ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, బీసీ ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ప్రతి లక్షల ఆర్థిక సహాయం, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అంటే బీసీ సమాజాన్ని నమ్మించి మోసం చేయడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా మేనిఫెస్టోను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య, సదానందం, రామగిరి రాజన్న చారి, చెలిమెల అంజన్న,వేముల అశోక్, కీర్తి బిక్షపతి, సంతోష్, సత్యనారాయణ, అంకం సతీష్,ఆరిందల రాజేశం, ధర్మాజీ మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం సర్పంచ్ ఏదుల సుమలత

**తిర్యాణి, జనవరి 24 ( ప్రజా జ్యోతి ) :** రాబోయే కాలంలో గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని నాయకపుగూడ గ్రామ సర్పంచ్ ఏదుల సుమలత అన్నారు. శుక్రవారం నాడు ఆమె గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన గ్రామీణ ఉపాధి హామీ నర్సరీ పనులను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న వాతావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొదురుపాక పవన్, బుద్దే విజయ్, చుంచు బాపురావు, బుద్ధి చిన్నయ్య, శేఖర్, బాలయ్య, చుంచు చంద్రమౌళి, ఏదుల భీమయ్య, అంకతి వెంకటేశం, కాటినేని సంజీవ్, గుండం కిష్టయ్య మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు



# 8 మంది మావోయిస్టులు లొంగుబాటు



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తామని కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా తెలిపారు. నిషేధిత సిపిఐ ( మావోయిస్టు) పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట శనివారం లొంగిపోయారు . తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

**లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు.....**

లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

1. ఇటిక్యాల చెగ్యాం గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా కు చెందిన ధర్మాజీ శ్రీకాంత్, తండ్రి: భీమయ్య, వయస్సు: 33 సంవత్సరాలు, ప్రస్తుతం నివాసం 2019 నుండి సిపి ఐ (మావోయిస్టు) కోరియర్‌గా పనిచేశాడు. 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయ్యాడు. జైలు నుంచి విడుదలైన అనంతరం మళ్లీ తిరిగి ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో చేరి, పార్టీ మెంబర్‌గా ప్రమోషన్ పొందాడు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్‌గా పనిచేశాడు.
2. పొడియం కాములు, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా కమాండర్. స్థానిక మిలీషియా సమీకరణ మరియు నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. 2024 లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ అయినాడు, మరల 2025 లో విడుదలై తన కార్యకలాపాలను కొనసాగించాడు.
3. ముడియం జోగ, , వయస్సు: 25 సంవత్సరాలు, చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.
4. కుంజం లక్కె (స్త్రీ), వయస్సు:23 సంవత్సరాలు, పార్టీ మెంబర్. భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్ర ఎన్‌కౌంటర్‌లో తప్పించుకుంది. ఆ ఎన్‌కౌంటర్‌లో వరంగల్‌కు చెందిన మాచెర్ల యేసోబు ఏ జగన్ చనిపోయాడు.
5. మోదం భీమ, వయస్సు:30 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. మావోయిస్టు కి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు.
6. కుంజం ఉంగా, వయస్సు:28 సంవత్సరాలు, జి.ఎ డి కమాండర్. స్థానిక గూఢాచర్య సమాచారం సేకరణ మరియు లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు.
7. ముడికం సుక్రం, వయస్సు:25 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. స్థానిక ప్రాంత కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నాడు.
8. ముడియం మంగు, వయస్సు:50 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు, జంగిల్ కమిటీ. శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణకి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారని వివరించారు.

మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం......రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నామని తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని , అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుందని, వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నివిధాల తోడ్పాటును అందిస్తుందని, లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నామన్నారు . ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదని, అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ , కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నామన్నారు .పోరు వద్దు!! – ఊరు ముద్దు!! అని ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! – జనజీవన స్రవంతిలో కలవండి అని కోరారు .ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తాను

- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ జీ.అన్వేష్
- "ప్రజాజ్యోతి " తో మనసులో మాట



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 60 వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ జీ.అన్వేష్ తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా పదవి బాధ్యతలను స్వీకరించిన జీ.అన్వేష్ శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో "ప్రజాజ్యోతి"తో మనసులో మాటగా మాట్లడారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజలతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సహాయ, సహకారాలు లేందే ఏది జరగదని, ప్రతి విషయాన్ని, ప్రతి సమస్యను తన బాధ్యతగా జాప్యం చేయకుండా పరిష్కరించడానికి ప్రయతిస్తాని తెలిపారు.

# పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్. అనిత బుధవారం భీమినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షంషీర్ నగర్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, వ్యాక్సిన్ నిల్వలు,పిల్లలకు అందిస్తున్న టీకాల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఐఎల్ఆర్ డీ ఫ్రీ వాడకంపై తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించి,అన్ని వ్యాక్సిన్‌లు సరైన సమయంలో,సరైన మోతాదులో తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ప్రతి వ్యాక్సినేషన్ సెంటర్‌లో ఆ రోజు టీకాలు వేయించుకున్న పిల్లల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గర్భవతుల విషయంలో వంద శాతం నమోదు, టీకాలు పూర్తిగా చేయాలని, మాతా శిశు సంరక్షణ కార్డులను అందించి వాటిలోని వివరాలను వైద్యాధికారి ద్వారా సక్రమంగా పూరించాలని ఆదేశించారు. గర్భిణీలకు కార్డు ఉపయోగం, ప్రసవానికి ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సాధారణ ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ప్రోత్సహించాలని, స్కానింగ్ కోసం 102 వాహన సేవలను సకాలంలో వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. భీమినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనిల్,వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి,కన్నెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవం నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. భీమినీ పరిధిలో మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం కాబోతున్నందున వైద్య సేవల నిర్వహణకై తగిన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్, డా.సుచరిత,డీపీఓ ప్రశాంతి, సూపర్వైజర్ మార్త,ఆరోగ్య కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్




**ఆసిఫాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం కాగజ్ నగర్ పట్టణం లోని పేపర్ మిల్లు నందు కాగజ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ నితికాపంత్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లతో కలిసి హాజరయ్యారు. పేపర్ మిల్లు కార్మికులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ...వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. దేశంలో గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో 1,07,000 మరణించగా, తెలంగాణ రాష్ట్రం నుండి సుమారు 8,000 మంది మరణించడం బాధాకరమైన విషయమని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక వాహనాలు నడపడం లాంటి నిర్లక్ష్యాల వల్ల రోడ్డు ప్రమాదాలు మరింత ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో రీల్స్ కోసం బైక్స్ పై సాహస కృత్యాలు చేసే వారిని పెట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని, అలాంటివి ప్రజలు చూసిన ఎడల పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో రోడ్డు భద్రత చట్టాలు మరింత కఠినతరంగా ఉన్నాయని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యి జీవితాలను చిన్నభిన్నం చేసుకోవద్దని అన్నారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతు..కార్మికులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వ్యక్తిగత భద్రతతోనే రోడ్డు ప్రమాదాలను నివారించడం సులువైన మార్గమని అన్నారు. ఓవర్ లోడ్ తో ప్రయాణించే వాహనాలు లోడ్ ను తగ్గించుకోవాలని, పేపర్ మిల్ కార్మికులందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. కార్యక్రమం లో కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఎస్.పి.ఎం ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ అమరేంద్ర కుమార్ , జి.ఎం గిరి, ఎం.ఆర్.ఓ మధుకర్, ఎ.ఏం.వి.ఐ చంద్రశేఖర్, కాగజనగర్ పురపాలక కమిషనర్ తిరుపతి, సీఐ లు ప్రేమ్ కుమార్, కుమారస్వామి, ఎస్ ఐ సుధాకర్,ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తాము

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ధీమా వ్యక్తం చేశారు మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లు పాల్గొన్నారు .ఈ సమావేశానికి పెద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎత్తున హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు 200 వందల మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు . వారిలందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ పార్టీలోకి ఆహ్వానించారు .ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ సమావేశం లో మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గం లోని సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు రెండు నెలల్లో శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మంచిర్యాలలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .గత 75 సంవత్సరాల కాలంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని పాలించిన 7 గురు ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధిని తాను నేను చేశానని, మంచిర్యాల నియోజకవర్గంలోని 282 పాఠశాలల్లో విద్య వ్యవస్థను ఆధునికరిస్తున్నామని, కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి కోసం 150 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో త్రాగునీరు, సాగు నీటికి, మౌలిక సదుపాయాలకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద 600 పడక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, దండేపల్లి , లక్షెట్టిపేట మండలాల్లోని మోదెల, ద్వారక, గుడి రేవు, గూడెం గ్రామాలలో 74.40 రూపాయలతో 4 మినీ లిఫ్ట్ నిర్మాణ పనులను అతిత్వరలో ప్రారంభిస్తామని అన్నారు .రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మంచిర్యాల నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేశామని, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని మరూ మారు స్పష్టం చేశారు. ఈ మంచిర్యాల నియోజకవర్గం ప్రజలందరికీ, నా అన్నదమ్ములుకి అక్క చెల్లెలుకి ఏ ఆపద వచ్చినా మీ అందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడం ధ్యేయం

**మంచిర్యాలరూరల్ జనవరి24(ప్రజాజ్యోతి):** వ్యవసాయ సాగులో రైతులకు ఉపయోగకరమైన వ్యవసాయ పరికరాలతో సాగు సులభతరం అవుతుందని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారిని సురేఖ,మంచిర్యాల ఏ ఎం సి చైర్మన్ పయ్యావుల పద్మ ముని,ఆత్మ బి ఎఫ్ ఏ సి ఛైర్మన్ సింగటి మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు మంచిర్యాల డివిజన్ ఎం.కృష్ణ లతో కలిసి అర్హులైన రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజెషన్ లో భాగంగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలు చేయడంతో పాటు వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 35 లక్షల 31 వేల రూపాయల విలువైన 6 పవర్ టిల్లర్లు, 6 రోటవేటర్లు, 52 పవర్ స్ప్రేయర్లు,16 బ్రష్ కట్టర్లను జిల్లాలోని దండేపల్లి, హాజీపూర్,లక్షెట్టిపేట మండలాలకు చెందిన 81 మంది అర్హులైన రైతులకు 16లక్షల 24 వేల రూపాయల రాయితీతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# మంచిర్యాల నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా మారుస్తాను

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా మారుస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో శనివారం ఎమ్మెల్యే పర్యటించి అక్కడివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో అండర్ డ్రైన్ నిర్మాణం, రోడ్డు వెడల్పు చేయడం, రైల్వే స్టేషన్ రోడ్డు నిర్మాణం, బెల్లంపల్లి చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో పాలించిన ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధి పనులను తాను చేశానని, చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే మంచిర్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సిస్టమును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు



# జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులను ఆటల పోటీలు నిర్వహించిన ఎస్సార్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ సంతోష్





**జనవరి 25, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఎస్సార్ ప్రైవేట్ స్కూల్ కరస్పాం డెంట్ సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు ఒకరోజు ముందు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థు లతో ఎస్సార్ పాఠశాల ప్రాంగణం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈరోజు ఉదయం నుండి ఎస్సార్ స్కూల్లో ఎల్కేజీ యూకేజీ, ఫస్ట్ క్లాస్ నుం డి సెవెంత్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.స్కూల్ కరస్పాండెంట్ సంతోష్ మాట్లా డుతూ 26 జనవరి గణతంత్ర దినోత్సవానికి ముందు విద్యార్థు లకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు.ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థు లకు 26 జనవరి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రధానం చేయడం జరుగు తుందని అన్నారు. 26 జనవరి న జరగబోయే గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాస రచన,ఉపన్యాసం, డాన్సులు, పాటలు, హెయిర్ స్టైల్, మెహెంది, రంగోలి లాంటి కో-కర్క్యులర్ యాక్టివిటిస్ నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ ఎస్సార్ స్కూల్ కరస్పాండెంట్ సంతోష్, ఉపాధ్యా బృందం నిర్వహించారు. ఈ కార్య క్రమాలు విద్యార్థుల తల్లిదండ్రు లను చూపరులందరిని అందరిని ఆకట్టుకున్నాయి.

## డబ్బు రాజకీయాలకు చరమగీతం పాడాలి,ప్రజా రాజకీయాలకు జీవం పోయాలి

- రాజ్యాధికార సాధనలో మన ఓటే ఆయుధం
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ

డబ్బు రాజకీయాలకు చరమగీతం పాడాలని, ప్రజా రాజకీయాలకు జీవం పోయాలని రాజ్యాధికార సాధనలో మన ఓటే ఆయుధం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అన్నారు . తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కమిటీ సభ్యుల ముఖ్య సమావేశం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు .ఇందులో బల్దియా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణను రూపొందించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ దిశా నిర్దేశం చేశారు .బానిసగా బ్రతుకుదామా, ఆత్మగౌరవంతో అధికారం సాధించు కుందామా...? అని అన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్పీ సత్తా చాటుదామని, -బల్దియా ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీఆర్పీ కార్యాచరణ రోపొందిన్చుకోవాలని అన్నారు .-ఆశావహులు కత్తెర గుర్తు కోసం పార్టీ జిల్లా కమిటీని సంప్రదించాలని, అగ్రవర్ణాల పార్టీల అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని, టీఆర్పీ కత్తెర గుర్తుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, -మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ తో పాటుగా వివిధ మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో బరిలోకి దిగనున్నట్లు తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కత్తెర గుర్తు తో పోటీ చేయాలని చూస్తున్న ఆశావహులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా స్వాగతం పలుకుతుందని స్పష్టం చేశారు. బానిసలుగా బ్రతుకుదామా, ఆత్మగౌరవంతో అధికారం సాధించుకుందామా అని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నట్లు ధీమా వ్యక్తం చేసారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. యువతరం తోనే నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని, యువత రాజకీయాల్లో ముందుండాలని కోరారు.



ఎవరికి భయపడేది లేదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఎవరెంతో, వారికంత వాటాను సాధించుకుందామని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు కేవలం డబ్బుతోనే యనడుస్తున్నాయని, ఎన్నికల్లో పెట్టిన ఖర్చును చక్రవడ్డితో సహా సంపాదించుకుంటున్నారే తప్ప అభివృద్ధి చేసేందుకు కాదని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే నిజమైన ప్రజా రాజకీయాలు నిర్వహించబడతాయని, ప్రజలు నిజాయితీగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుని, అభివృద్ధికి కృషిచేసే తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ "కత్తెర గుర్తు" తో పోటీ చేయాలని ఆశించిన అభ్యర్థులు జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ 8008484689 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. తీన్మార్ మల్లన్న రాష్ట్ర నాయకత్వం సూచనలమేరకు అభ్యర్థులకు బీ-ఫారం లు అందించనున్నట్లు తెలిపారు. పరాయి పార్టీ జెండాలను పక్కనపెట్టి బహుజనుల రాజ్యాధికారం సాధించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎత్తుకుందాం, కత్తెర గుర్తుతో అగ్రవర్ణ పార్టీల డబ్బురాజకీయాలను కత్తిరిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు పాకాల దినకర్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు దాస్యపు దీపక్, ఉమ్మడి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రచారంలో పలు పార్టీ నేతలు!హీటెక్కిన రాజకియం!

**మంచిర్యాలరూరల్ జనవరి24(ప్రజాజ్యోతి):** కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ జారికి ముందుగానే నగర వీధుల్లో పలు పార్టీల నేతలు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.ఎన్నికల ముందే రాజకీయ వేడి ఆకాశాన్ని తాకుతోంది.టికెట్లు మాకే ఖరారు,ఈసారి గెలుపు మనదే అన్న ధీమాతో పలు పార్టీల నాయకులు ఇప్పటికే ప్రజల్లోకి దూసుకెళ్తూ ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.ప్రజల సమస్యల పరిష్కారాల కంటే ముందే, పదవుల పంపకం,గెలుపు లెక్కలు, రాజకీయ ఒప్పందాలే చర్చల కేంద్రబిందువుగా మారాయి.నోటిఫికేషన్ రాకముందే ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు ప్రారంభమవడం ప్రజాస్వామ్య విలువలపై ప్రశ్నార్థకంగా మారుతోంది.ఇంకా ఎన్నికల షెడ్యూల్ ఖరారు కాని దశలోనే మాకే టికెట్,మా పార్టీకే అధికారం అంటూ హామీలు గుప్పించడం,కొందరు నాయకులు ప్రజల మధ్య మమేకమవుతూ వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకునే యత్నాలు చేయడం రాజకీయ నైతికతకు విరుద్ధంగా కనిపిస్తోంది. ప్రజల సమస్యలు తాగునీరు, డ్రైనేజీ,రోడ్లు, పారిశుద్ధ్యం, ఉపాధి ఇవన్నీ ఎన్నికల హామీల జాబితాలో మాత్రమే మిగిలిపోతున్నాయి. నిజంగా ప్రజల గుండెల్లో నిలవాలంటే,నోటిఫికేషన్ కోసం ఎదురుచూడకుండా,అధికార పదవుల ఆశ లేకుండానే సేవ చేయాల్సిన అవసరం ఉంది.కానీ ఇక్కడ జరుగుతున్నది మాత్రం భిన్నం.ప్రచార ఆర్భాటం ఎక్కువగా, ప్రజాసేవ తక్కువగా మారింది.ఇలాంటి ముందస్తు రాజకీయ ప్రచారం వల్ల ఓటరు గందరగోళానికి లోనయ్యే ప్రమాదం ఉంది.ఎవరు నిజంగా ప్రజల కోసం నిలబడుతున్నారు?ఎవరు కేవలం అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారు? అనే తేడా గుర్తించడం సామాన్యుడికి కష్టంగా మారుతోంది. చివరికి తేలాల్సింది ఒక్కటే ప్రజల ఓటు ఏ పార్టీ నేతకు అనే విషయం.కార్పొరేషన్ ఎన్నికలు పదవుల కోసం కాదు,ప్రజల భవిష్యత్తు కోసం. నోటిఫికేషన్ ముందే సాగుతున్న ఈ రాజకీయ హడావిడి ప్రజాస్వామ్యానికి ఎంత వరకు మేలు చేస్తుందో ఆలోచించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులదే కాదు,ఓటరు మహాశయులదీ హస్తాల్లో ఉంది.

## చెన్నూర్ నియోజకవర్గంలోని 119 గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కారం

- విద్యుత్ శాఖకు 5 కోట్ల నిధులు మంజూరు



**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చెన్నూర్ నియోజకవర్గంలోని 119 గ్రామాలలో నెలకొన్న ప్రస్తుత విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు, వంగిపోయిన , దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, అలాగే కొత్త విద్యుత్ తీగలు వేయడం కోసం విద్యుత్ శాఖకు 5 కోట్ల నిధులను మంజూరు చేయించారు . ఆ నిధులలో భాగంగా శనివారం భీమారం గ్రామ పరిధిలోని కొత్త గుడిసెల ప్రాంతంలో విద్యుత్ పనులను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు, ఉప సర్పంచ్ కోలా సత్యక్క కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ జర్పుల రాజ్‌కుమార్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు గుండు తిరుపతి, ఉష్కమల్ల శ్రీనివాస్, అవుల సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయిలో నిలువాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అందరికీ ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. బాలికలను రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం కార్యక్రమంలో భాగంగా బాలికల సంరక్షణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, బాలికలకు అవకాశం ఇస్తే అన్ని రంగాలలో అద్భుతంగా ఆకాశాన్ని అందుకుంటారని అన్నారు. భ్రూణహత్యల నివారణ, బాల్యవివాహాల నియంత్రణ చర్యల ద్వారా బాలికలను రక్షించుకొని అణిచివేతకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, బాలికలకు జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కు లాంటి ఎన్నో హక్కులను కల్పించడం జరిగిందని తెలిపారు. బాలికల రక్షణ కొరకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలని తెలిపారు. బేటి బచావో - బేటి పడావో ద్వారా భ్రూణహత్యలను నియంత్రించి ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడం



జరిగిందని, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా తెలంగాణలో బాలిక విద్యను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, వివిధ వ్యాపారాలలో మహిళ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బాలికలు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, ప్రతి విషయంలో నైపుణ్యం పెంపొందించుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం జాతీయ బాలిక దినోత్సవం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. బేటి బచావో- భేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. చదువుతో పాటు క్రీడలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన బాలికలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని ప్రారంభించిన మంత్రి వివేక్

**రామకృష్ణాపూర్, జనవరి 24 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో రాజీవ్ చౌక్ సమీపంలో వీధి వ్యాపారస్తుల సౌకర్యార్థం నిర్మించిన కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.15 లక్షల వ్యయంతో మార్కెట్ నిర్మించగా, రాత్రి వెలుగుకోసం రూ.1 లక్షతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేశారు. గత రెండేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.120 కోట్ల నిధులు వెచ్చించామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలోని రైల్వే ప్రయాణికులకు సూచన

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని రైల్వే ప్రయాణికులకు రైల్వే శాఖా పలు సూచనలను చేసింది . మందమర్రి నుంచి బెల్లంపల్లి మధ్య 3వ ట్రాక్ కు ఎలక్ట్రిసిటీ పనుల వలన పలు రైళ్లు రామగుండం మంచిర్యాల వరకే నడుస్తాయని, ఈ నెల జనవరి 27 నుంచి ఫిబ్రవరి 14 వరకు అనగా 18 రోజులు పలు రైళ్లు స్టేషన్లు కుదింపు అని తెలిపారు .వివరాల ప్రకారం కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ ఈనెల 28 నుంచి పిబ్రవరి 14 వరకు రామగుండం వరకే నడుస్తాయి .ఇక ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ కూడా ఈనెల 28 నుంచి పిబ్రవరి 14 వరకు మంచిర్యాల వరకే నడుస్తుంది . భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ ఈనెల 27 నుంచి పిబ్రవరి 13 వరకు మంచిర్యాల వరకే నడుస్తదని తెలిపారు . కావున మంచిర్యాల జిల్లాలోని రైల్వే ప్రయాణికులు రైల్వే శాఖా పలు సూచనల ప్రకారం తమ ప్రయాణాలను కొనసాగించాలని సూచనలు చేసింది .



# వాహన రిజిస్ట్రేషన్లలో కొత్త మలుపు

**జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ**

**మంచిర్యాలరూరల్ జనవరి 24(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆదేశానుసారం వాహన రిజిస్ట్రేషన్ లో నూతన విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ తెలిపారు. నూతన మోటార్ సైకిళ్ళు,లైట్ మోటార్ వాహనాల రిజిస్ట్రేషన్ వాహనం కొనుగోలు చేసిన డీలర్ పాయింట్ వద్ద జరిగేలా వాహనదారుల సౌలభ్యం కొరకు సాఫ్ట్ వేర్ రూపొందించి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై మోటార్ సైకిళ్ళు, లైట్ మోటార్ వాహనాల డీలర్లతో సమావేశం నిర్వహించి నూతన విధానంపై వివరించడంతో పాటు విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

# మురుగు డ్రైనేజి కాలువల్లో కూరుకుపోయిన చెత్తాచెదారం తొలగింపు

**ఆసిఫాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని అర్లి గ్రామంలో డ్రైనేజీ మురుగు కాలువల్లో కూరుకుపోయిన అనేక చెత్తాచెదారాన్ని సర్పంచ్, ఉప సర్పంచ్ వెంకట్రావు జేసిబితో శు భ్రపరచడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అనేక రోజులుగా, నెలలుగా పారిశుధ్య నిర్వహణ లోపించి గ్రామాల్లో డ్రైనేజీలు అన్ని మురుగుతో నిండి



ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల తెలుసుకున్నమన్నారు. పారిశుధ్య పనుల్లో భాగంగా కంపుకొడుతున్న మురుగు కాల్వలను శు భ్రపరిచారు. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్, ఉప సర్పంచ్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. మురుగు డ్రైనేజీ కాలువలు కంపుకొడుతూ దుర్వాసన సమస్యతో ప్రజలు అవస్థలు పడుతుండే వారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకుని ఏకంగా జేసిబితో మురుగు,కాలువల్లో ఆగివున్న నీరుని తొలగించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో మురుగు డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం కూరుకుపోతే, పారిశుద్ధ్య సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ప్రజల ఆరోగ్యమే పారిశుద్ధ్య పనులు చేపట్టడం అని వ్యక్తం చేశారు.

# కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం శనివారం తెలంగాణాలోని కొత్తగూడెంలో జరిగింది. సింగరేణి సంస్థ ఇన్చార్జి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ తో పాటు, సింగరేణి డైరెక్టర్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సి సి ఎల్ ) సీనియర్ అధికారులతో పాటు బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులతో జరిగింది. ఈ సమావేశంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతి, ప్రస్తుత బొగ్గు ఉత్పత్తి స్థాయిలు అలాగే సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించే చర్యలను సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఈ ప్రాంతంలో కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంపై వివరణాత్మక చర్చలు జరిగాయి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (బొగ్గు ఉద్యమం), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం కొనసాగుతున్నది.



# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

**కాగజ్‌నగర్ పేపర్ మిల్లులో నిర్వహణ ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితికా పంత్**



**కాగజ్‌నగర్ రూరల్: జనవరి24(ప్రజా జ్యోతి):** రోడ్డుప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ పట్టణంలోని పేపర్ మిల్లులో కాగజ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితికా పంత్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా పేపర్ మిల్లు కార్మికులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మానవ నిర్లక్ష్యమేనని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. గత ఏడాది దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1,07,000 మంది ప్రాణాలు కోల్పోగా, తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 8,000 మంది మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్యాల వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్పీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో రీల్స్ కోసం బైక్స్‌పై సాహస కృత్యాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రస్తుతం రోడ్డు భద్రత చట్టాలు మరింత కఠినతరం అయ్యాయని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి తమ జీవితాలను ప్రమాదంలో పడేయవద్దని హితవు పలికారు. అనంతరం సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మాట్లాడుతూ, వ్యక్తిగత భద్రతతోనే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని అన్నారు. కార్మికులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ఓవర్‌లోడ్ వాహనాలతో ప్రయాణించకుండా లోడ్‌ను తగ్గించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పేపర్ మిల్లు కార్మికులందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, ఎస్పీఎం ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ అమరేంద్ర కుమార్, జీఎం గిరి, ఎంఆర్ఓ మధుకర్, ఏఎంవీఐ చంద్రశేఖర్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, సీఐలు ప్రేమ్ కుమార్, కుమారస్వామి, ఎస్ఐ సుధాకర్, పేపర్ మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరి చేయాలి : ఎమ్మార్పీఎస్

**ఆసిఫాబాద్,టౌన్ జనవరి 24: ప్రజా జ్యోతి :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాబాసాహెబ్ చిత్రపటం లేదా అవసరమైతే భారత రాజ్యాంగ ప్రతిని తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు డిమాండ్ చేశారు. 2026 జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర వేడుకల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ప్రజాప్రతినిధులు నిర్వహించే కార్యక్రమాల్లో తప్పనిసరిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలనే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రెండు సంవత్సరాల 18 నెలల 11 రోజులు అపార శ్రమతో, అనేక కష్టాలను ఎదుర్కొని



తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి దేశానికి భారత రాజ్యాంగాన్ని అందించారని గుర్తు చేశారు. భారతదేశ ప్రజలందరికీ జనవరి 26 ఒక పండుగ రోజుగా మారిందన్నారు.దప్రతి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నియమ నిబంధనలను పాటిస్తూ అంబేద్కర్ చిత్రపటం లేదా భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# పదవ తరగతి విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి : అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 24: ప్రజా జ్యోతి:** పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని పర్యవేక్షిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ ఆదేశించారు. శనివారం ఆయన ఆసిఫాబాద్ మండలంలోని బురుగుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా ప్రమాణాలు, పదవ తరగతి వార్షిక పరీక్షల సిద్ధత, మధ్యాహ్న భోజన పథకం అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల సిద్ధతపై ప్రత్యేక సమీక్ష కూడా నిర్వహించారు. అదనపు కలెక్టర్ వేన్‌బడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. అదనంగా, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, నాణ్యత, పౌష్టికాహారం, మెనూ ప్రకారం సరఫరా వంటి అంశాలపై నిర్వాహకులను ఆదేశించారు. వంటగది, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# సమ్మక్క జాతరకు పటిష్టమైన బందోబస్త్

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వొద్దు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**మంచిర్యాల, 24, జనవరి ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమ్మక్కసారలమ్మ జాతర లలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. శనివారం సాయంత్రం గోదావరి బ్రిడ్జ్ వద్ద సమ్మక్క, సారలమ్మ జాతర ప్రదేశాలని పోలీస్ అధికారులతో సందర్శించారు. జాతర పరిసరాలు, ప్రాంగణం అంతా ఆయన తిరిగి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ జాతర విశేషాలను స్థానికులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భక్తుల భద్రత రక్షణ చర్యలతోపాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. జాతరకు ఎంత మంది భక్తులు వచ్చేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీకెట్స్ నీ చెక్ చేయాలనీ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది కావున ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాటిని మరొక సారి తనిఖీ చేయాలనీ సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు, భక్తులు, ముఖ్యంగా మహిళల భద్రత, రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. జాతర సందర్భంగా వాహనాలను పోలీసులు నిర్ణయించిన స్థలాల్లో పార్కింగ్ చేయాలని సూచించారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ ఏ ఓ కాంతరెడ్డి, ఫౌండేషన్ బంగారి రాజయ్య, సింగరేణి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ విజయం కోసం సమిష్టి పోరాటం అవసరం : సుదర్శన్ రెడ్డి



**ఆసిఫాబాద్,టౌన్ జనవరి 24:ప్రజా జ్యోతి:**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి ప్రజాసేవాభవన్‌లో పురపాలక ఎన్నికల సన్నద్ధతపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని ఎన్నికల్లోకి వెళ్లాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే క్రమబద్ధమైన కార్యాచరణతో పాటు సమన్వయంతో కూడిన ప్రణాళిక అవసరమని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో గెలుపు అవకాశాలు ఉన్న వారిని బరిలో దింపాలని, స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. పార్టీ విజయం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్

**కెరమెరి జనవరి 24,ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ కుంరం భీమ్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో శనివారం శివాలయం 6వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో వివిధ ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాగా ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేశారు. ప్రవచనం చేసిన మహారాజ్ లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన అబ్దుల్ కలాం

**కేరమెరి జనవరి 24 ప్రజా జ్యోతి:** కేరామేరీ మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం మామ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమానికి హరీష్ రావు గారు గతంలో చేసిన సేవలను ఈ సందర్భంగా అబ్దుల్ కలాం మామ ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన బలంగా నిలవాలని ఆకాంక్షించారు.






## సర్పంచ్ ను సన్మానించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

**వాంకిడి,జనవరి 24(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య గారు, మరియు అధ్యాపక బృందం నూతనంగా ఎన్నికైన వాంకిడి సర్పంచ్ చూనార్కర్. సతీష్ గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రయ్య గారు మాట్లాడుతూ వాంకిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల 2016-2018 బ్యాచ్ కు చెందిన సతీష్ (సోను)సర్పంచ్ గా గెలవడం మా కళాశాల కు గర్వకారణం అని అన్నారు.యువత రాజకీయాల్లో రాణించాలని,సర్పంచ్ సతీష్ వాంకిడి అభివృద్ధికి పాటు పడాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రయ్య గారితో పాటు,ఇతర అధ్యాపక బృందం తిరుపతి , కిరణ్ , శ్రీధర్ ,రాజమౌళి , సురేందర్ ,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేయాలి : సుదర్శన్ రెడ్డి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 24 ప్రజా జ్యోతి:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా అన్ని స్థాయిల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు ఆసిఫాబాద్ మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజల సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లే విధానాలపై పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ, నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేస్తే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 24 ప్రజా జ్యోతి:** జిల్లాలో జరగనున్న మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ (ఎంఈఎస్) అధికారుల క్షేత్రస్థాయి పర్యటనకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, ఎం. డేవిడ్‌లతో కలిసి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంహైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 31 వరకు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శిక్షణలో భాగంగా ఎంఈఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలను సందర్శించి జిల్లా భౌగోళిక పరిస్థితులు, అభివృద్ధి అంశాలు తదితర విషయాలపై సమాచారం సేకరిస్తారని చెప్పారు. వారికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అధికారులు అందించాలని ఆదేశించారు. అంతకుముందు నోడల్ అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొంటూ, తమకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.



# అట్టహాసంగా ప్రారంభమై వైభవో పేతంగా ముగిసిన నిర్మల్ ఉత్సవాలు





- జిల్లా సంస్కృతి, సంప్రదాయాల కలయికతో మిన్నంటిన సంబరాలు
- ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి
- ఆరు రోజుల పాటు సందర్శకులతో కిక్కిరిసిన ఎన్టీఆర్ మినీ స్టేడియం

**నిర్మల్, జనవరి 24 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా గర్వించదగ్గ చరిత్రను, వారసత్వ సంపదను కళా వైభవాన్ని చాటిచెబుతూ గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా సాగిన నిర్మల్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈ నెల 19వ తేదీన ప్రారంభమైన ఈ సంబరాలు, నేటి ముగింపు వేడుకలతో జనసందోహం మధ్య ముగిశాయి. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు చివరి రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ కళాకారుల ప్రదర్శనలు, జానపద నృత్యాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వాణిజ్య స్టాల్స్, హస్తకళల ప్రదర్శనలు, రుచికరమైన ఆహార పదార్థాల శాలలు సందర్శకులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా చిన్నారులు ఆటపాటలతో స్టేడియం ఆవరణలో సందడి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ జిల్లా చరిత్రను, సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేయడంలో నిర్మల్ ఉత్సవాలు వేదికగా నిలిచాయని అన్నారు. అధికారులు, సిబ్బంది, స్టాల్స్ నిర్వాహకులు, ప్రజల సమష్టి కృషి వల్లే ఈ ఉత్సవాలు అప్రతిహతంగా సాగాయి. మన పూర్వీకుల జీవన విధానాన్ని, కళలను కాపాడుకుని భవిష్యత్తు తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఇంతటి గొప్ప స్పందన లభించిన నేపథ్యంలో, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ముగింపు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, నిర్మల్ గడ్డకు ఉన్న విశిష్టతను చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మన కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, వేలాది సంఖ్యలో జిల్లా ప్రజలు పాల్గొన్నారు.







## సేంద్రియ ఎరువులతోనే భూసార రక్షణ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 24, (ప్రజా జ్యోతి):** రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపిన ప్పుడే భూసార రక్షణతో పాటు నాణ్యమైన దిగుబడులు సా ధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివా రం ఆయన జైనథ్ మండలం ఆడ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ (సేంద్రియ) ఎరువుల తయారీ కేంద్రాన్ని సందర్శించి, తయారీ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మితిమీరిన రసాయ నాల వాడకం వల్ల భూమి ని స్సారమవడమే కాకుండా, పం డించిన పంటలు ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయ ని ఆందోళన వ్యక్తం చేశారు. ప్ర కృతి సిద్ధంగా లభించే వ్యర్థా ల తో ఎరువులను తయారు చే సుకోవడం వల్ల పెట్టుబడి ఖ ర్చు తగ్గడమే కాకుండా రైతుల కు మేలు జరుగుతుందని తెలి పారు. ఎరువుల తయారీలో ఉపయోగిస్తున్న ముడి పదా ర్థాలు, కంపోస్టింగ్ ప్రక్రియ గు రించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎ రువుల విశిష్టతను క్షేత్ర స్థా యి లో రైతులకు వివరించి, వారు స్వయంగా వీటిని తయారు చే సుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కలె క్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాం తాల్లో ఇటువంటి యూనిట్ల ఏర్పాటు ద్వారా స్థానిక మహి ళా సంఘాలకు, యువతకు ఉ పాధి కల్పించే అవకాశం ఉం టుందని సూచించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, మండల స్థా యి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పా ల్గొన్నారు.

## సుర్దాపూర్ జీపీ కొత్త భవన నిర్మాణ పనుల ప్రారంభం

**కేరమేరి జనవరి 24 ప్రజా జ్యోతి:** సుర్దాపూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన కొత్త భవన నిర్మాణ పనులను మండల అధ్యక్షులు కుసుంరావ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కుర్సెంగా రాదబాయ్, ఉప సర్పంచ్ బి. సాగర్, గ్రామ కార్యదర్శి తరుణ్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. కొత్త భవన నిర్మాణంతో గ్రామస్తులకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపతి, సోము, జల్పత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

